క్లుప్తంగా

'ఖేడ్' అభ్యర్థిత్వానికి దరఖాస్తు

నారాయణఖేడ్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఖేడ్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. ఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలం చౌకాన్‌పల్లి గ్రామానికి చెందిన సంగప్ప వివిధ మీడియా సంస్థల్లో జర్నలిస్టుగా పనిచేసి రెండేళ్ల కిందట బీజేపీలో చేరారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలి

జిన్నారం(పటాన్‌చెరు): పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని కోరుతూ మండల పరిధిలోని గుమ్మడిదల గ్రామానికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఆ పార్టీ రాష్ట్ర నేతలకు దరఖాస్తు అందజేశారు.

'బీఆర్‌ఎస్‌లో గుర్తింపు లేకనే రాజీనామా'

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీఆర్‌ఎస్‌లో సముచిత స్థానం కల్పించకపోవడంతోనే పార్టీ మారుతున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు అన్నారు. శనివారం మహాసభ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నప్పటికీ న్యాయం జరగలేదని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిట్టల రమేష్, బొట్టు వెంకన్న, గుండు శ్రీనివాస్, తిరుమల్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నిరహార దీక్ష చేస్తున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): ఈనెల 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఢిల్లీకి తీసుకెళ్లి ఒత్తిడి పెంచాలని కోరుతూ నాయకులు శనివారం సంగారెడ్డిలో రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, ఎన్నో వివాదాస్పద బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకుందని గుర్తుచేశారు. కానీ అందరూ అనుకూలంగా ఉన్న వర్గీకరణను మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 29 ఏళ్ల మాదిగల సుదీర్ఘమైన పోరాటానికి న్యాయమైన ముగింపు నివ్వాలని కోరారు. ఈ దీక్షలు ఈనెల 22వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు దీక్షలు, ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షలో జిల్లా కన్వీనర్ మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ, అబ్రహం, చిరంజీవి, సదాకుల కృష్ణ, పెద్ద గీత, రాజీవ్, మ్యాతరి మల్లేశ్, నరసింహ, రాజు, పోతురాజు, అనిల్, భిక్షపతి, పల్లవి, గాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

జిన్నారం(పటాన్‌చెరు): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. గుమ్మడిదల ఎస్‌ఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ర్యాకల ఆంజనేయులు (43) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 3న ఇంట్లో ఎవరూలేని సమయంలో ఆంజనేయులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు. గమనించిన స్థానికులు చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నరోత్తంకు సన్మానం



జహీరాబాద్ టౌన్: రాష్ట్ర ఎస్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నరోత్తంకు బీఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎప్ పట్టణ అధ్యక్షుడు మొహియొద్దీన్, నాయకులు విజయ్‌కుమార్, తట్టు నారాయణ, ముర్తుజా, బాబీ, మొగుడంపల్లి మండల ఉపాధ్యక్షుడు ఇప్పెపల్లి మల్‌శెట్టి పాల్గొన్నారు.

ఏడాదిగా రోడ్డు పనులు — ఎప్పుడు పూర్తయ్యేనో..



సిద్దాపూర్ డబుల్ రోడ్డు



రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

- నత్తనడకన రోడ్డు నిర్మాణం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- వాహనదారులు, ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ పరిధిలో సిద్దాపూర్ గౌని నుంచి హౌజింగ్ బోర్డు కాలనీ కూడలి వరకు రూ.6 కోట్ల నిధులతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీంతో సదాశివపేట, కొండాపూర్, రంగారెడ్డి జిల్లాలోని మోమిన్‌పేట గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పనులు చేపడుతుండటంతో పక్కనే ఉన్న ఊబచెరువు, ఎగువభాగాన ఉన్న మన్నేవాని కుంటలోని వర్షంనీరు రోడ్డుపైకి చేరుతుండటంతో రహదారి పూర్తిగా చెరువును తలపిస్తోంది. ఈ క్రమంలో వాహనదారులు, పాదచారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.

మంత్రి చేతుల మీదుగా పనులు ప్రారంభం

గత ఏడాది సెప్టెంబర్ 2న ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పనులు ప్రారంభించినా నేటికీ పూర్తిచేయడంలేదని స్థానిక ప్రజలు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభించిన నాటి నుంచి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సదరు కాంట్రాక్టర్ సాకులు చెబుతూ తనకు గుర్తుకు వచ్చినప్పుడే పనులు చేపడుతున్నాడని పలువురు వాపోతున్నారు.

ఒప్పంద గడువు పూర్తి

రోడ్డు పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసేందుకు సంబంధించిన ఒప్పంద గడువు పూర్తయింది. కలెక్టర్ శరత్, మంత్రి హరీశ్‌రావు స్పందించి డబుల్ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయించే విధంగా చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



నత్తనడకన పనులు చేపడుతుండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షంనీరు నిలవడంతో రోడ్డు చెరువును తలపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పనులు పూర్తి చేయాలి. – శివమణిగౌడ్, సిద్దాపూర్ గ్రామస్తుడు

చర్యలు తీసుకుంటున్నాం

సిద్దాపూర్ డబుల్ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేసిన మాట వాస్తవమే. వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం. – రాజేష్, ఇంజనీర్, సదాశివపేట

'కక్షిదారులకు రాజీమార్గమే మేలు'



సంగారెడ్డి టౌన్: మాట్లాడుతున్న ఇన్‌చార్జి జడ్జి సుదర్శన్

నారాయణఖేడ్: కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులుకు రాజీమార్గమే మేలు అని నారాయణఖేడ్ జూనియర్ సివిల్‌జడ్జీ కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ మంథాని అన్నారు. శనివారం కోర్టులో జాతీయ మెగాలోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షిదారుల పరస్పర అంగీకారంతో పలు కేసులను పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో గొడవలు, ఘర్షణలు పడి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ వ్యయప్రయాసాలకు లోనుకావద్దని సూచించారు. న్యాయవాదులు ఆనంద్ స్వరూప్ షెట్కార్, నర్సారెడ్డి, బోజిరెడ్డి, నర్సింహ్మారావు, సాయిలు, జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

కేసులను పరిష్కరించుకోవాలి

సంగారెడ్డి టౌన్: రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా ఇన్‌చార్జి జడ్జి సుదర్శన్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 11 బెంచీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జడ్జిలు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ భవన్‌కు స్థలం కేటాయించండి



ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జహీరాబాద్: గత ఎన్నికల సమయంలో ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు జహీరాబాద్ పట్టణంలో బ్రాహ్మణ భవన్‌కు స్థలంతో పాటు నిధులు కేటాయిస్తానని ఇచ్చిన హామీ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు బ్రాహ్మణ సమాజం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, కార్యదర్శి బాలచందర్ జోషి, మహిళా అధ్యక్షురాలు సరస్వతి కుల్‌కర్ణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్‌కు చెందిన ఎర్రగొల్ల కిష్టయ్యకు రూ.48 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. అదేవిధంగా జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే మాణిక్‌రావు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నారాయణ, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, నాయకులు విజయ్‌కుమార్, పరుశరాం, శ్రీధర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

- వాడీవేడిగా సర్వసభ్య సమావేశం
- హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా పీసీబీ, విద్యుత్ అధికారులు పట్టించుకోవటంలేదని సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ రవీందర్‌గౌడ్ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. జిన్నారంలో ఎస్‌బీఐ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఎమ్మెల్యేను కోరారు. మండల పరిషత్‌లకు నిధులు లేకపోవటంతో సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని ఎంపీపీ వివరించారు. మినీ స్టేడియం నిర్మాణ పనులను పూర్తి చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. జిన్నారంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండటంలేదని దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి సమయంలో కూడా వైద్యులు అందుబాటులో ఉండాలని సభ్యులు వెంకటేశంగౌడ్ కోరారు. ఖాజీపల్లిలో డీఎంఎఫ్ నిధులు రూ.10లక్షలు మంజూరు కాగా మూడేళ్ల క్రితం జరిగిన పనులకు ఈ నిధులను కేటాయించారని ఈ విషయమై విచారణ జరిపించాలని ఎంపీటీసీ భార్గవ్ ఎమ్మెల్యేను కోరగా నిధుల కేటాయింపు వివరాలను అధికారులు, సర్పంచ్ తనకు వివరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. జిన్నారం–జంగంపేట గ్రామాల మధ్య శిథిలావస్థకు చేరిన కల్వర్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని సభ్యులు వెంకటేశంగౌడ్ కోరారు. పారిశ్రామికవాడల్లో గంజాయి, మద్యం, మత్తు పదార్థాల వినియోగం పెరిగిందని, దీన్ని నివారించేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ప్రకాశ్‌చారి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సభ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీడీఓ రాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ఆర్టీసీ బస్సును ప్రారంభించిన అనంతరం బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు) పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యేమహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. అనంతరం అందూర్ గ్రామానికి నూతనంగా కేటాయించిన ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ ఖదీర్, తహశీల్దార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో దుర్గమ్మతల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ నితీశాశ్రీకాంత్, సీనియర్ నాయకులు తులసిరెడ్డి, రాజు, గోవింద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనాగేష్ అన్నారు. బస్తీ దర్శన్‌లో భాగంగా శనివారం సాయినగర్ కాలనీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు లక్ష్మణ్‌యాదవ్, భాస్కర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, నారాయణ, అర్చన పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

మనూరు(నారాయణఖేడ్): పౌష్టిక ఆహర వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని మాయికోడ్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహార వారోత్సవాల శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, పోషక విలువలపై ఐకేపీ ఏపీఎం వంశీకృష్ణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనితాసుధాకర్, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, కాశమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జిన్నారం(పటాన్‌చెరు): ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ అగ్ని ప్రమాద సమయంలో బొల్లారానికి చెందిన రాజు పలువురిని కాపాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాజు అనారోగ్యంతో ఉండటంతో బ్లూడార్ట్ కొరియర్ సంస్థ ప్రతినిధులు శర్మ, శ్రీనివాస్ శనివారం రూ.25వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు రాజు కృతజ్ఞతలు తెలిపాడు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

డీఎస్పీ పురుషోత్తంరెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ పురుషోత్తంరెడ్డి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం, క్రిస్టియన్‌లతో పాటు గణేష్ మండపాల నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, సీఐ లాలూనాయక్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు అప్జల్, నాయకులు లియాఖత్‌అలీ, వాజిద్‌అలీ, మధు, నరేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్, బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, సీఐ లాలూనాయక్, క్రైమ్ సీఐ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి సూచించారు. రాబోయే వినాయకచవితి, ఈద్–ఏ–మిలాప్ పండుగను పురస్కరించుకొని నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం వివిధ మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకచవితి సందర్భంగా కాలనీలు, కూడళ్లవద్ద విగ్రహాలను ప్రతిష్ఠించేవారు పోలీసులకు సమాచారం ఇచ్చి అనుమతులు పొందాలన్నారు. మతసామరస్యానికి భంగం కలుగకుండా ఆయా పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ విద్యాచరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్ పాల్గొన్నారు.

12 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం, శుక్రవారం నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్ లో 12 మంది వాహనదారులు పట్టుబడినట్లు తెలిపారు. వారిని శనివారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 11మందికి ఒక్కొక్కరికీ రూ.2 వేల చొప్పున, మరో వ్యక్తికి రూ.3వేలు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

కాళోజీకి ఘన నివాళి



నారాయణఖేడ్: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బాధ్యులు

నారాయణఖేడ్: సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం స్థానిక సాహితీ మిత్రమండలి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షుడు వడ్ల రాజయ్య మాట్లాడుతూ కాళోజీ జీవితచరిత్రను వివరిస్తూ తెలంగాణ భాష, యాసకు వన్నెతెచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సంఘ బాధ్యులు మహేందర్, భూమయ్య, చంద్రశేఖర్, జగదీశ్వర్, భూమేష్, దేవేందర్, మాణిక్, మహేందర్, సాయిబాబా, శ్రీశైలం పాల్గొన్నారు. అనంతరం తెలుగు భాష, యాసకు కృషిచేస్తున్న వడ్ల రాజయ్య, మహేందర్‌ను ఈ సందర్భంగా మిగతా బాధ్యులు సన్మానించారు.

ఘనంగా కాళోజీ నారాయణ జయంతి

జహీరాబాద్ టౌన్: బహుజన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాళోజీ నారాయణ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్‌పీ నియోజవర్గం ఇన్‌చార్జి సిద్దురావణ్, నాయకులు రాహుల్, గోపాల్‌రెడ్డి, బాబురావు. చంటి, యాదగిరి, మోజెస్, బన్నీ పాల్గొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో...

పటాన్‌చెరు టౌన్: కాళోజీ నారాయణరావు జయంతిని శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డెరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంగారెడ్డిలోని సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11 నుంచి నిర్వహించే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాబురావు యూనియన్ అధ్యక్షురాలు శశికళ, నాయకులు ఏసుమని, జమున, భ్రమరాంబ, సంగీత, కృష్ణవేణి, నాగరాణి, వజ్రమాల, రజిత, విజయ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జహీరాబాద్ టౌన్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11 నుంచి చేపట్టనున్న సమ్మె సందర్భంగా శనివారం వాల్‌పోస్టర్‌ను అంగన్‌వాడీ యూనియన్(సీఐటీయూ) నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మహిపాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనురాధ, బుజ్జమ్మ వసీమా పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి ఉపాధ్యాయులు



జహీరాబాద్ టౌన్: ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే మాణిక్‌రావు



సంగారెడ్డి మున్సిపాలిటీలో..

- ఎమ్మెల్యే మాణిక్‌రావు
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

జహీరాబాద్ టౌన్: భావితరాలకు స్ఫూర్తి ఉపాధ్యాయులని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జగదీశ్వర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వినయ పాటిల్, విజయ్‌కుమార్ తదితరులను ఎమ్మెల్యే మాణిక్‌రావు, వీరశైవ లింగాయత్ ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం రాత్రి పట్టణంలోని బసవ మండపంలో ఘనంగా సన్మానించారు. మహిళ జగద్గురు గంగామాతాజీ, ఎంఈఓ బస్వరాజ్, వీరశైవ లింగాయత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు నాగేశ్వరావు, విజయ్‌కుమార్ శెట్టి, నాయకులు బస్వరాజ్, సింగింతం చంద్రశేఖర్, శాంతకుమార్, సుభాష్ పాల్గొన్నారు.

జహీరాబాద్: బావితరాలకు స్ఫూర్తి ఉపాధ్యాయులని సీఐ రాజు, ఆర్డీఓ జయప్రకాష్‌రెడ్డి, నారాయణఖేడ్ ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, ఎంఈఓ బస్వరాజ్ అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్‌ఎల్‌ఆర్ విద్యాసంస్థ ఆవరణలో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్న 400 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ రాఘవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దశరథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, డాక్టర్ అలిముద్దీన్, న్యాయవాది షఫియొద్దీన్, ట్రస్మా నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లిలో...

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని పాలడుగు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎంజీ.స్టిఫెనస‌న్‌కు లయన్స్ ఇంటర్నేషనల్ 320డి ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని కమ్మ సంఘం కన్వెన్షన్ హాల్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెద్దన్న, జోన్ సెక్రెటరీ డిగంబర్‌రావు, లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ విద్యాసాగర్‌వు, కార్యదర్శి కిషన్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీలో...

సంగారెడ్డి మున్సిపాలిటీ: లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ఆధ్వర్యంలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్‌క్లబ్ చైర్మన్ రాములుగౌడ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం ఎంపిక చేసిన 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథి డిస్ట్రిక్ట్ చైర్మన్ శంకరి విజయేందర్‌రెడ్డి, కార్యదర్శి లాడె మల్లేశం, కోశాధికారి రామప్ప, డిస్ట్రిక్ట్ చైర్మన్ అనంతరావ్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధనలో ప్రతిభ చూపిన సదాశివపేట మండల ఉపాధ్యాయులకు నిజామాబాద్‌లోని కమ్మ భవనంలో లయన్స్ క్లబ్ సభ్యులు రాష్ట్ర స్థాయి అవార్డులను ప్రదానం చేసింది. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులకు ఎంపికైన నిజాంపూర్(కే), ఎట్టిగడ్డ సంఘం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, అమరావతిలతో పాటుగా మలపాడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు, ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు పొందిన వారిని ఎంఈఓ అంజయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.



జహీరాబాద్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎస్‌ఐ, ఆర్డీఓ, ఎంఈఓ తదితరులు



వట్‌పల్లి: స్టిఫెన్‌సన్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



సదాశివపేట రూరల్: అవార్డులను అందుకుంటున్న ఉపాధ్యాయులు